
కథ

# భగవాన్ సాయం

– ఇంద్రజిత్



**జిన్నా టవర్ సెంటర్... జిన్నా పాకిస్తాన్ పోయినా సెంటర్లో గుంటూరులో మిగిలిపోయాడు పాపం! గుంటూరు కొచ్చే ఎవరైనా ఆ సెంటర్‌కి ఏదో పనిమీద రావాల్సిందే. ఎప్పుడూ వచ్చే పోయే జనంతో వీర రద్దీగా ఉంటుందా ప్రదేశం.**

**మా** కామేశం గాడి షాపు కూడా అక్కడే ఉంది. అందుకే రోజుకో సారైనా వాడి షాపుకెళ్ళి వాడి దగ్గర అటెండెన్స్ వేసుకొని ఓ గంటో, అరగంటో కాలక్షేపం చేసి పిచ్చాపాటీ కబుర్లు, రాజకీయం... ఇప్పుడే అందిన తాజా వార్తలు తెలుసుకొనిగానీ ఇంటి దారి పట్టను రోజూ. అప్పుడు సాయంత్రం... సమయం ఏడు గంటలు దాటింది

''బాబూ!''

''ఎవరూ?'' అంటూ కామేశంతో మాట్లాడుతూనే వెనక్కి చూశాను ఆ పిలుపుకి..


''మాది కాకినాడ ... నెల్లూరు నుంచి వస్తున్నాం ... రాత్రి బస్టాండ్‌లో పడుకుంటే మా సామాను ఎవరో కొట్టేశారు. పిల్లాజల్లాతో వున్నాను. ఏదో కొంత సాయం చేస్తే...''

''రోజూ ఎవరో ఒకరు వస్తూనే వుంటారు ఇలాగే వెళ్ళమను..'' అంటూ తన పనిలో లీనమైనాడు కామేశం విసుగ్గా ముఖంపెట్టి.

నాకు మాత్రం అతన్నీ ... దూరంగా బిక్కుబిక్కుమంటూ నిలబడ్డ అతని భార్యాపిల్లల్ని చూస్తే జాలివేసింది. నిజమేనేమో ... అనిపించింది చూస్తుంటే...

''రెండు రోజులయ్యింది. భోజనం కూడా లేదు ... మేము బాగా బతుకుతున్న వాళ్ళమే. టిక్కెట్లు ఇప్పించండి చాలు...'' దీనంగా ఉన్నాయి మాటలు... చూపులూ... నాకే ఇలాంటి పరిస్థితి వస్తే!? అనే ప్రశ్న మనసులోకొచ్చి కలవరపెట్ట సాగింది.

ఓ యాభై రూపాయలు జేబులోంచి తీసి ''భోంచేసి రండి'' అని చెప్పి ఇచ్చాను. చుట్టూ చేరే మిత్రులతో చెప్పి బలవంతంగా ఎవరి దగ్గర ఎంతుంటే అంత వసూలు చేసి ఓ మూడు వందల చిల్లర పోగుచేసి వుంచాను. వాళ్ళు భోంచేసి పది నిమిషాల్లో




వచ్చారు. మొత్తం డబ్బులు వాళ్ళకి సమర్పించాను.

దయార్ద్ర హృదయం ... దానశీల... లాంటి బిరుదులు ... మూతి తిప్పుకుంటూ ఇచ్చినా సహించాను.

ఓ మంచి పని చేశానని సంతోషించాను మనసు లోనే...

''మీ సహాయానికి కృతజ్ఞతలు త్వరలోనే మీ అడ్రస్సుకి మనిఆర్డర్ చేస్తాను'' అన్నాడతను.

అతని కళ్ళు ఆనందాశ్రువులయ్యాయి. నా విజిటింగ్ కార్డు కూడా తీసుకొని వెళ్ళాడు.

''వద్దులేవయ్యా ... మర్చిపో పరిస్థితులు ... విధి ఆడించే నాటకం ...'' అంటూ చెబుతున్నా, ''కాదు బాబూ ... మీరు ఈరోజు చేసిన సహాయం మరువలేనిది, మరువరానిది'' అంటూ వెళ్ళాడు అతను.

''దొంగలురా! అంతే చెబుతారు కనిపించరు గీత దాటితే ...''

''రోజూ నలుగురైదుగుర్ని చూస్తుంటామి క్కడ? నువ్వేదో దయాగుణుడిలా పేరు సంపా యించాలని...''

''నిజమైతే ఇవ్వచ్చు ... ఇదో వృత్తయితేనే ప్రమాదం ...''

''రేపు చూడు వాడు మరో సెంటర్లో ఇలానే చేసి మరో వూరు చేరతాడు. అక్కడా ఇదే తంతు.''

తలోరాయి విసిరారు.. వాళ్ళు వెళ్ళిన తర్వాత ''అయ్యయ్యో జేబులో డబ్బులు పోయెనే'' అనే బాధతో మిత్రులంతా...

వాళ్ళని చూస్తే అలా లేరు.. అందుకే జాలే సింది! అయిపోయింది గదా ... ఇక మన రాజకీ యానికొద్దాం ... అంటూ టాపిక్ మార్చాను. ఎల క్షన్లు ... రిగ్గింగ్ ... క్యాండిడేట్లు ... నక్సలైట్లు ... వివిధ టాపిక్కులు ... కడుపులో ఎలుకలు పరు గెడుతుంటే ఇంటిదారి పట్టాను సమావేశం రేపటికి వాయిదా వేస్తూ ... నాతో పాటే అందరూ లేచారు. బేరాల్లేవంటూ మా కామేశం కూడా కొట్టు కట్టే శాడు 'అమ్మింది చాల్లే' అనుకుంటూ అసం తృప్తిగా...

OOO

మరునాడు ...

ఆఫీసు ముగించుకొని కామేశం కొట్టు సెంట ర్‌కి బయలుదేరాను రోజు వారీ దినచర్యలో భాగంగా ... అప్పటికే రావలసిన మిత్ర బృందమంతా సూగానికి హైగా వచ్చారు.

కామేశం మాత్రం అందరికీ కుర్చీలు, బల్లలు వేసి ఆహ్వానిస్తుంటాడు. కొట్లోంచి కదలడు ... బేరం వచ్చినప్పుడు లేచి వెళ్ళి చూసుకొని వచ్చి మళ్ళీ మాతో కలుస్తుంటాడు మధ్యమధ్యలో ... రెడ్డొచ్చె మొదలన్నట్టు బేరం చూసుకొని వచ్చినప్పుడల్లా మళ్ళీ టేప్ రికార్డర్ మొదటి నుంచీ ఆన్ చెయ్యాలి వాడికోసం...

ఆ! అప్పుడేం జరిగింది? అంటాడు మధ్యలో వచ్చి ...

చచ్చాంరా బాబూ! అంటూ క్లుప్తంగా చెప్పాలి. లేకపోతే రోజూ ఇక్కడ చేరే అవకాశం వుండదేమో. సమావేశం జరపడానికి ప్లేస్ దొరకదేమోననే భయం అందరికీ ... అందుకే అంతా విడమరచి చెప్తారు. అర్థమయ్యేట్టు ఆనందంగా ... లోపల బాధ పడ్తూనే...

'ఎక్స్‌క్యూజ్‌మి సర్'

''ఎవరూ?'' వెనక్కి తిరిగా... బ్లాక్ ప్యాంటు, వైట్ షర్టు ... చేతిలో సూట్‌కేస్‌తో టిప్‌టాప్‌గా నిల బడి ఉన్నాడో వ్యక్తి ...

మామూలు గొడవే ... జేబు కొట్టేశాడు ... గ్వాలియర్ పోవాలో ... ఢిల్లీ వెళ్ళాలో ... రోజుకో వెధవ.

''లేదండీ నిజంగానే జేబు కొట్టేశారు ...'' జేబు చూపించాడు అతను. ఇంగ్లీషులో చెబుతు న్నాడు. నా మిత్రబృందం అంతా వింటున్నా విన నట్టు జేబుల్లో డబ్బులు ఒక చోటి నుంచి రహస్య స్థానాల్లోకి మార్చుకుంటున్నారు ఒకరికి తెలియ కుండా ఒకళ్ళు.

''పాపం! హైదరాబాద్‌లో ఓ బ్రాంచాఫీసుం దట అక్కడికి చేరితే తిరిగి పంపుతారట.''

''దయానిధీ ...! ఇలా రోజుకొకరికి ఇచ్చు కుంటూ పోతే మనముండంరా బాబూ ... నీ దగ్గ రేమైనా వుంటే ఇవ్వు అంతేకానీ ... మా జోలికి రాకు'' అన్నారు చెవిలో ...

''బస్ టిక్కెట్ ఇప్పించండి చాలు'' అన్నా డతను దీనంగా ఇంగ్లీషులోనే ...

ట్రావెలర్స్ ఫ్రెండుకి ఫోన్ చేసి డబ్బులు తర్వాత ఇస్తానని చెప్పి టిక్కెట్ బుక్‌చేసి బస్టాండ్ ఎదురుగా ప్రైవేటు బస్ ... హైటెక్ బస్సు దగ్గరికి అడ్రస్సు ఇచ్చి పంపించాను.

'అమ్మా' అంటూ ఊపిరి పీల్చుకున్నారు జేబుల మీది నుంచి చేతులు తీస్తూ మిత్రులంతా. మనకే అలా జరిగితే!! ఒక్కసారి ఊహించండి. మంచి ... చెడు దైవానికి వదిలేద్దాం అన్నాన్నేను. జాలిగా, దయగా అందరి వైపు చూస్తూ...

బాబూ! దయానందస్వామీ ... నీకో నమ స్కారం ... వదిలెయ్. ఇక వదిలెయ్ ... అన్నారు మిత్రులంతా...

'తెలుగుదేశమా...? కాంగ్రెస్సా? బిజేపీనా? ఏది గెలుస్తుంది? ఎవరికెన్ని సీట్లు ... ఇంక విషయంలోకి రండి' అన్నాడు కామేశం ఆవేశంతో.

OOO

ఓ నాలుగు సంవత్సరాల తర్వాత ...

''డాడీ! రేపే ఇంటర్వ్యూ!''

''ఏ ఊరు?''

''కాకినాడలో ... నువ్వు రాత్రికి కాకినాడ చేరి లాడ్జింగ్‌లో వుండి ఉదయాన్నే ఇంటర్వ్యూకి హాజరు కావాలి పదింటికే ... అన్నీ సూట్‌కేసులో

సర్దాను. రెడీనా ...'' అన్నాడు వినయ్.

''అలాగే ... త్వరగా రెడీగా మరి!'' అన్నా న్నేను. ఈ ఇంటర్వ్యూలోనైనా ఉద్యోగం ఖాయ మైతే భగవాన్ అనుకుంటూ కొడుకు భవిష్యత్తు తలుచుకుంటూ ... రెడీయై బస్టాండ్‌కి వచ్చి కాకి నాడ బస్ ఎక్కి బయలుదేరాము ఇద్దరం ... ఆగ మేఘాల మీద కాకినాడ చేర్చింది ఆర్‌టిసి బస్సు. సాయంత్రం మూడు గంటలయ్యింది. లాడ్జిలో రూము తీసుకొని స్నానం చేసి ఓ గంట మేను వాల్చి ... లేచి ... క్రిందికి వచ్చి ఓ కప్పు 'టీ' త్రాగి రిలా క్సయి అలా రోడ్డు పట్టుకొని రేపు ఇంటర్వ్యూ చేసే ఆఫీసు వైపు బయలుదేరాము ... అడ్రసు రేపు వెదుక్కోడం కష్టమని ...

''నమస్కారమండీ!'' టిప్‌టాప్‌గా వున్నాడో వ్యక్తి ఎదురుపడి అన్నాడు.

''ఎవరూ ...!?''

''నన్ను గుర్తుపట్టారా!''

''లేదండీ ...'' అంటూ కళ్ళజోడు సరిచేసు కున్నాను ... కానీ గుర్తు రావడం లేదు.

''జిన్నా టవర్ సెంటర్‌లో నాకు సహాయం చేశారు.''

''ఎంత మందికో చేశారు. అందులో మీరె వరని?'' అన్నాడు మధ్యలో మా వినయ్.

''ఓ రోజు భార్యా పిల్లలతో ... సామాను పోయిందంటే ... భోజనానికి డబ్బిచ్చి ... చార్జీలుకి డబ్బు ఏర్పాటు చేశారు మీరు నాకు గుర్తు ... నేను మీకు గుర్తుండకపోవచ్చు ...''


''కామేశం కొట్టు దగ్గర ... అవునవును ... చాలా కాలమయ్యింది కదయ్యా ...''

''మీరిచ్చిన అడ్రస్సు పోయింది. రెండు మూడు సార్లు గుంటూరు వచ్చినా మీరు అక్కడ కనిపించలేదు.''

''ఆ షాపు యజమానితో చెప్పి డబ్బిచ్చాను ... చెప్పాడా!''

''కామేశానికిచ్చావా!'' చెప్పకపోయినా చెప్పా డంటూ తల ఊపాను.

''ఇక్కడికి దగ్గరే మా ఇల్లు రండిసార్!'' అన్నా డతను ... అంత ఆప్యాయంగా పిలుస్తుంటే కొత్త ప్రదేశంలో వెళ్ళక తప్పదన్నది మనసు ... అతనిం టికి వెళ్ళాము ... పెద్దిల్లే ... తన భార్యాపిల్లల్ని పరి చయం చేశాడు. ఇక్కడే భోంచేయాలంటూ పట్టు పట్టాడు ... చేసేదిలేక మొహమాటంతో అక్కడే భోంచేసి లాడ్జింగుకి బయలుదేరాము. చేసింది చిన్న సాయమైనా వాళ్ళు చూపించిన ఆప్యాయతా, అను రాగాలు మనసులో ఆనందాన్ని నింపాయి.




OOO

మరునాడు ...

పదింటికల్లా బయలుదేరి ఇంటర్వ్యూ చేసే ఆఫీసుకి తీసుకు వెళ్ళాడు రాత్రి కలిసిన వ్యక్తి వచ్చి ఆటోలో ... అదుర్దాపడ్డంతగా కాక హాయిగా జేరా ము ... ఆఫీసులోకి వెళ్ళి కుర్చీల్లో కూర్చున్నాము ... రిసెప్షనిస్టు పిలుస్తాను కూర్చోండని అభయ మిచ్చింది. బాస్ రాగానే పిలుస్తానని మరోసారి మధ్యలో చెప్పింది.

సూటుబూటు వేసుకొన్న ఓ వ్యక్తి లోపలికి వస్తుంటే రిసెప్షనిస్టు లేచి నిలబడి ఏదో చెప్పింది. అతను కుర్చీల్లో కూర్చున్న మమ్మల్నోసారి చూసి లోనికి వెళ్ళాడు.

ఓ అరగంట తర్వాత పిలుపొచ్చింది!

వినయ్ నా ఆశీస్సులు తీసుకుని లోపలికి వెళ్ళాడు.

ఓ అరగంట తర్వాత బయటికి వచ్చాడు. ఇంటర్వ్యూ బాగానే జరిగిందని ... కాని భయం భయంగా వుందని ... మీ పక్కన వ్యక్తి ... అంటే మిమ్మల్ని లోపలికి పంపించమని చెప్పాడు అన్నాడు వినయ్.

''ఇంటర్వ్యూ నీతోనా! నాతోనా! వీడెవడు! తిక్క వెధవలాగున్నాడూ!'' అనుకుంటూ, గొణు క్కుంటూ లోపలికి వెళ్ళాను.

లోపల కుర్చీలోని వ్యక్తి చాలా సీరియస్‌గా ఉన్నాడు. కూర్చోమన్నట్టు సీటు చూపించాడు.

''మా వాడేమైనా పొరపాటు చేశాడా! సర్.''

''మీరు చేశారు! గుంటూరు నుంచి వచ్చి ... నన్ను చూసి కూడా బైటే కూర్చున్నారూ అంటే మీ ఉద్దేశం!''

''అర్థం కాలేదు నాకు ...''

''మీరూ! ...''

''నేనండీ ... గుర్తు పట్టలేదా ... సగం తెలుగు సగం ఇంగ్లీషులో ... ''

''లేదు! తమరు.''

''మీ సహాయం పొందిన వాణ్ణే ... ఒకప్పుడు జేబుకొట్టేస్తే ... హైటెక్ బస్సులో హైదరాబాద్ పంపించారు. గుర్తు రాలేదా!''

''ఓ మీరా ... నేనప్పుడే మర్చిపోయాను. అలా ఎంతో మంది అక్కడికి అలా వస్తుంటారు. చేతనైనంత సహాయం చేసేవాణ్ణే ... అదేమంత సాయం ... మనిషిగా నా ధర్మం ...''

''అందుకే ఆ మనస్సుంటుంది! ఇదిగోండి అపాయింట్‌మెంట్ లెటర్ ... హైదరాబాద్‌లో పోస్టింగ్ వేశాను మీ వాడికి ... ఇక్కడ వేకెన్సీలు అయిపోయాయి అందుకని.''

''మీరు చేసిన ఈ సాయం ఈ వృద్ధాప్యంలో ... మా వాడికి ఉద్యోగమిచ్చి నన్ను నిలబెట్టారు.''

''అంతమాటొద్దు ... మీ సాయమే ... మీకు సాయం చేసింది. శలవ్ ...''

ఒకనాడు అనుకోకుండా చేసిన సాయం చిన్న దైనా ... ఇప్పుడది తన పాలిట పెద్ద సహాయమైంది ... 'భగవాన్' నువ్వున్నావయ్యా ... అనుకున్నాను మనసులోనే. శతకోటి వందనాలు అర్పించాను. అశ్రు నయనాలతో ... ఆనంద బాష్పాలతో.